
నాలెడ్జ్ సిటీని సందర్శించిన నెదర్లాండ్స్ అంబాసిడర్ మారిసా గెరార్డ్స్ తదితరులు

ఇండియాకు ఐటీ హబ్‌గా హైదరాబాద్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఐటీ రంగంలో హైదరాబాద్ ఇండియాలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందిందని ఇక్కడ పెట్టుబడులకు, ఉపాధికి మంచి అవకాశాలున్నాయని నెదర్లాండ్స్ ఇండియా భూటాన్, నేపాల్ అంబాసిడర్ మారిసా గెరార్డ్స్ అన్నారు. బుధవారం ఆమె నాలెడ్జ్ సిటీలోని డచ్‌కు చెందిన జిబియా సిఎంబిటీ, ప్లానెన్ సాఫ్ట్‌వేర్ సంస్థలను సందర్శించారు. జిబియా సీవోవో కిరణ్ మధునాపంతులతో కలిసి డచ్ కంపెనీలలో పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చానని ఇక్కడ వ్యాపార పెట్టుబడులు విస్తరించేందుకు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి మాట్లాడబోతున్నట్లు తెలిపారు.

పాఠశాల స్నాతకోత్సవంలో విషాదం..

- ఎల్బీ స్టేడియం సంపులో పడి యూకేజీ బాలుడి మృతి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఎల్బీస్టేడియంలో పాఠశాల స్నాతకోత్సవానికి వచ్చిన బాలుడు సంపులో పడి మృతి చెందాడు. స్నాతకోత్సవంలో భాగంగా యూకేజీ సర్టిఫికెట్ అందుకున్న బాలుడిని చూసి మురిసిపోయిన తల్లిదండ్రులకు మనోవేదనే మిగిలింది. స్నాతకోత్సవంలో పాల్గొనడానికి ఎల్‌కేజీ విద్యార్థి మహమ్మద్ ఆహిల్(5) తన తల్లి షఫియా సుల్తానా, సోదరుడితో కలిసి వచ్చాడు. మంగళవారం రాత్రి బహుమతి కార్యక్రమం ప్రారంభం అవుతుండగా.. స్టేడియం గేట్ నెంబరు 10, 11 మధ్య బాలుడు తచ్చాడుతూ పక్కనే ఉన్న గోతిలో కాలు పెట్టగా జారి సంపులో పడిపోయాడు. ఆహిల్ కనిపించడంలేదని తల్లి, ఇతరులు వెతుకుతున్నారు. సంపులో చూడగా జారిపడిన ఆనవాళ్లు కనపడడంతో అందులోకి దిగి బాబును బయటకు తీశారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆహిల్‌ను బషీర్‌బాగ్‌లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు.


కార్యక్రమంలో అల్లు స్నేహారెడ్డి, ఆస్పత్రి సీఎండీ డాక్టర్ రమేష్ కంచర్ల తదితరులు

'రెయిన్‌బో'లో బటర్‌ఫ్లై ఎసెన్షియల్ ప్రారంభం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పిల్లలు, మహిళలకు హానికరం కాకుండా ఉండే వస్తువులకు సంబంధించిన బటర్‌ఫ్లై ఎసెన్షియల్‌ను రెయిన్‌బో చిల్డ్రన్ ఆస్పత్రిలో అల్లు స్నేహారెడ్డి బుధవారం ప్రారంభించారు. పిల్లలు, మహిళలకు సంబంధించి పూర్తి ఆర్గానిక్ పదార్థాలతో తయారైన ఉత్పత్తులనే ఇక్కడ అందుబాటులో ఉంటాయని రెయిన్‌బో చిల్డ్రన్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ రమేష్ కంచర్ల వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదర్శ కాంచర్ల, డాక్టర్ ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మెగా హెల్త్ క్యాంప్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ లోని అన్ని పోలీస్‌స్టేషన్ (లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్) విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డ్ ఆఫీసర్లకు నిర్వహించిన మెగా హెల్త్ చెకప్ శిబిరం బుధవారం ముగిసింది. క్యాంపు నిర్వాహకులు, మెడికవర్ ఆస్పత్రి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ డా. దుర్గేష్ శివ, మెడికవర్ ఆస్పత్రి సిబ్బంది, సీటీసీ డాక్టర్లు సరిత, సుకుమార్ తదితరులను సీపీ అవినాష్ మహంతి అభినందించారు. కార్యక్రమంలో సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ నర్సింహా కొత్తపల్లి, పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు వైద్య బృందం పాల్గొన్నారు.

మెడికల్ బిల్లులు అందక జేఎన్‌టీయూ ఉద్యోగుల గగ్గోలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): వైద్యానికి సంబంధించిన బిల్లులు సమర్పించి నెలలు గడుస్తున్నా మంజూరు చేయకపోవడంపై జేఎన్‌టీయూలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు, పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జేఎన్‌టీయూ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తక్షణమే బిల్లులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రార్‌ను కలిసిన వారిలో మాజీ ఫైనాన్స్ ఆఫీసర్ చంద్రశేఖర్, మాజీ డిప్యూటి రిజిస్ట్రార్ ప్రసాద్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన కార్మిక విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు

బాలానగర్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఏ. శారదారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజీనామా పత్రాన్ని మాజీ మంత్రి కేటీఆర్‌కు పంపినట్లు ఆమె చెప్పారు. కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు, కార్మిక నాయకులకు పార్టీపరంగా అవమానాలు జరుగుతున్నాయని, అవమానాలను ఎదుర్కుంటూనే మౌనం వహించానని తన ఆవేదనను వ్యక్తం చేశారు.

విద్య కోసం బడ్జెట్ కేటాయింపులను పెంచాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఆల్‌ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏఐడీఎస్‌ఓ) హైదరాబాద్ జిల్లా 10వ విద్యార్థి మహాసభ బుధవారం జరిగింది. లక్డీకాపూల్‌లోని సామ్రాట్ కాంప్లెక్స్‌లోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన ఈ మహాసభలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రముఖ రచయిత డాక్టర్ రాపోలు పాల్గొని మాట్లాడారు. నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఏఐడిఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు జె.మల్లేష్‌రాజ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యాభివృద్ధికి సరిపడా నిధులు మంజూరు చేయలేదని అన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ట్రైబల్ వేల్ఫేర్ అధికారి చందన సర్వే

జాతీయ క్రీడలకు బోయిన్‌పల్లి విద్యార్థులు

బోయినపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మధ్యప్రదేశ్ భోపాల్‌లో నిర్వహించనున్న ట్రైబల్ వెల్ఫేర్ జాతీయస్థాయి క్రీడా పోటీలకు తెలంగాణ నుంచి బోయినపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ వాటర్ స్పోర్ట్స్ ప్రభుత్వ అకాడమీ విద్యార్థులు 23 మంది ఎంపికయ్యారు. తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు చందన సర్వే ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, లాలూనాయక్, హెచ్‌డబ్ల్యూఓ నీలిమ, కోచ్ భూపాల్ పాల్గొన్నారు.

కేసు వాపసుకు బెదిరించిన భర్తపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): గతంలో పెట్టిన కేసు వాపసు తీసుకోవాలని లేదంటే చంపేస్తానంటూ భార్యను, కుమారుడిని బెదిరిస్తున్న ఓ వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. లక్ష్మీనర్సింహనగర్‌కు చెందిన విజయమ్మ, రామచంద్రయ్య భార్యాభర్తలు. పది నెలల క్రితం రామచంద్రయ్య భార్యను కొట్టాడు. గాయపడ్డ ఆమె కుమారుడు శివశంకర్‌తో కలిసి ఎస్‌ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. జైలు నుంచి వచ్చాక రామచంద్రయ్య భార్య పిల్లలతో ఉంటున్నాడు. ఇటీవల తనపై పెట్టిన కేసును విత్‌డ్రా చేసుకోవాలని భార్యపై ఒత్తిడితేవడం మొదలుపెట్టాడు. భార్య ఊరెళ్లిన సమయం చూసుకొని కుమారుడిని చంపేస్తానంటూ బెదిరించాడు. విజయమ్మ ఫిర్యాదుమేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

పంచ్ పడితే.. పతకాలే!

- ఐదు దేశాలు, 16 రాష్ట్రాలు.. 76 బహుమతులు
- కరాటేలో రాణిస్తున్న నమ్రత
- ఒలింపియాడ్‌లో గెలుపే లక్ష్యం


నమ్రత సాధించిన పతకాలు


నమ్రత

బోరబండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను చూసిన బాలిక తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఆత్మరక్షణ కోసం కరాటేలో తర్ఫీదు ఇప్పించాలని నిర్ణయించుకున్నారు నమ్రత భమిడిపల్లి తల్లిదండ్రులు. అలా చిన్నతనంలోనే కరాటేపై మక్కువ పెంచుకుంది నమ్రత. కరాటేలో రాణించాలనే మూడేళ్లకే పట్టుదలగా శిక్షణ ఆరంభించింది. వివిధ విభాగాల్లో ఆడుతూ ప్రత్యర్థులను ఓడిస్తూ ఎన్నో పతకాలు తన సొంతం చేసుకుంది. ఏకంగా ఐదు దేశాల్లో పదహారు రాష్ట్రాలో జరిగిన ఓపెన్ చాంపియన్‌షిప్, ఎస్‌జీఎఫ్‌ఐ, ఏషియన్ టోర్నమెంట్‌లో ఆడి 76 బహుమతులు గెలుచుకుంది. ఒలింపియాడ్‌లో పతకాలు గెలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది చిన్నారి నమ్రత. ప్రభుత్వం సహకరిస్తే ఒలంపియాడ్‌లో ఆడి దేశానికి, రాష్ట్రానికి పేరు తెస్తానంటోంది. అండర్ 14 55 కేజీల బాలకల విభాగంలో తెలుగు రాష్ట్రాల నుంచి గోల్డ్ మెడల్ సాధించిన ఏకైక క్రీడాకారిని నమ్రత.

దేశ, విదేశాల్లో రాణింపు

నమ్రత భమిడిపల్లి మూడు సంవత్సరాలకే కరాటే శిక్షణ ప్రారంభించింది. అప్పటి నుంచి వివిధ విభాగాల్లో ఆడి చాలా పతకాలు సాధించింది. ఇప్పటి వరకు పదహారు రాష్ట్రాలతో పాటు ఐదు దేశాల్లో సుమారుగా 100 పోటీల్లో పాల్గొని 76 పతకాలు, షీల్డ్స్ గెలిచి ప్రముఖుల చేత శెభాష్ అనిపించుకుంది. 15 అంతర్జాతీయ బహుమతులు, 33 జాతీయ బహుమతులు, 28 రాష్ట్ర స్థాయి బహుమతులు గెలుచుకుంది. ఫిబ్రవరిలో జరగనున్న పంజాబ్, చండీఘర్ రాష్ట్రాలతో పాటు ఆగస్టులో ఢిల్లీ, గోవాలో జరిగే జాతీయ క్రీడల్లోనూ పాల్గొననుంది.

గుర్తింపు లేదు

దక్షిణాది రాష్ట్రాల క్రీడాకారులకు ఆయా ప్రభుత్వాలు ఆర్థికంగా అండగా ఉంటున్నాయి. కానీ ఉత్తర రాష్ట్రాల క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం లేదని నమ్రత ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి వివిధ క్రీడల్లో పతకాలు సాధిస్తూ తెలంగాణ పేరును ప్రపంచం మొత్తం గర్వించేలా బహుమతులు తెస్తుంటే ఇక్కడి ప్రభుత్వం నుంచి కనీస సహకారం దొరకడం లేదన్నారు. కరాటేలో గురువుల ప్రత్యేక శిక్షనలో శ్రద్ధగా ఆడిన ప్రతి ఆటలోనూ రాణిస్తున్న తనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతోంది.

అమీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు


నియామకపత్రంతో శ్రీనివాసరావు

అమీర్‌పేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎస్.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం డీసీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్‌యాదవ్ నియామక ఉత్తర్వులు బుధవారం జారీ చేశారు. ఈ నియామకపు పత్రాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

సనత్‌నగర్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడిగా మునీర్‌ఖాన్


నియామకపత్రంతో మునీర్‌ఖాన్

బేగంపేట: సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడిగా బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ కాంగ్రెస్ నేత మునీర్‌ఖాన్‌ను నియమించింది. బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ నియామక పత్రాన్ని మునీర్‌ఖాన్ అందజేశారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

సికింద్రాబాద్ ఉపాధ్యక్షుడిగా గంగాధర్‌గుప్తా


నియామక పత్రంతో గంగాధర్‌గుప్తా

సనత్‌నగర్: సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా టంగుటూరి గంగాధర్‌గుప్తా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియామకపత్రాన్ని బుధవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్ అందజేశారు. అనంతరం గంగాధర్ గుప్తా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు.


రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబేద్కర్‌వాదులు

పిల్లలకు చదువును ఆస్తిగా ఇవ్వాలి

బోరబండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పిల్లలకు చదువును ఆస్తిగా ఇవ్వాలని అందుకు నిరంతరం కృషి చేసిన మహనీయురాలు రమాబాయి అంబేడ్కర్ అని అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రతినిధులు పవనం శివశంకర్, జైభీమ్ యాదగిరి అన్నారు. రమాబాయి జయంతి సందర్భంగా ఎస్పార్టీనగర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గంజాయి విక్రేత అరెస్టు

బోరబండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బస్తీల్లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని బోరబండ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అతడి నుంచి 625 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ ఎస్పార్టీనగర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ రఫీక్(32) చిరు ఉద్యోగి ఆదాయం సరిపోకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి గంజాయి సేకరించి విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు అబ్దుల్ రఫిక్ గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి కొనుగోలు చేసిన వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

జగిత్యాల సూక్ష్మ కళాకారుడికి మూడు రికార్డులు

బియ్యపు గింజలతో అయోధ్య రామమందిర నిర్మాణం


దయాకర్‌ను సన్మానిస్తున్న బాబుమోహన్, దైవజ్ఞశర్మ, రమణారావు

పంజాగుట్ట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సూక్ష్మ కళాకారుడు డాక్టర్ గుర్రం దయాకర్ బియ్యపు గింజలతో సీతారాముల సహిత అయోధ్య రామమందిరాన్ని నిర్మించిన అతనికి టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరించాయి. జై జవాన్.. జై కిసాన్ కళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ సినీనటుడు, మాజీ మంత్రి బాబుమోహన్, దైవజ్ఞశర్మ, జాతీయ, అంతర్జాతీయ వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్ సమన్వయకర్త డాక్టర్ కెవీ రమణారావు, వరల్డ్ రికార్డ్స్ అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షురాలు స్వప్నా శ్రీనివాస్‌తో కలిసి సూక్ష్మ చిత్రకారుడు డాక్టర్ గుర్రం దయాకర్‌ను సన్మానించారు. బియ్యపు గింజలతో రామమందిరాన్ని నిర్మించడం, అందులో సీతారాముల విగ్రహాలను ప్రతిష్ఠించడం నిజంగా గొప్ప విషయమని బాబుమోహన్ అన్నారు. 16,200 బియ్యం గింజలతో రోజూ రెండు గంటలు కష్టపడి 60 గంటల్లో ఏడు అంగుళాల పొడవు, 5 అంగుళాల వెడల్పు, 5 అడుగుల ఎత్తుతో రామమందిరాన్ని నిర్మించినట్టు సూక్ష్మ చిత్రకారుడు దయాకర్ తెలిపారు. రాముని పాదుకలు, అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను కూడా పెట్టామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఇవ్వడానికే దీనిని తయారు చేసినట్టు వివరించారు. ఇప్పటికే పలు సూక్ష్మ కళాకండాలు రూపొందించానని, గిన్నిస్ రికార్డు సాధించడమే తన లక్ష్యమన్నారు. సమావేశంలో ఆయన భార్య రజిత, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే


రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): బేగంపేట డివిజన్ బ్రాహ్మణవాడిలోని సివరేజీ, సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరిశీలించారు. బుధవారం జీహెచ్‌ఎంసీ అధికారులు, కార్పొరేటర్ టి.మహేశ్వరితో కలిసి ఆయన బ్రాహ్మణవాడి, వడ్డెరబస్తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా లేన్ నెంబరు 3, 4లలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను, సివరేజీ పనులను పరిశీలించారు. పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నాలా అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.శ్రీహరి, నరేందర్‌రావు, శేఖర్, పాటిగడ్డ గిరి, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య పార్కు వెంట మ్యూజికల్ ఫౌంటెయిన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): హుస్సేన్‌సాగర్‌లో మరో మ్యూజికల్ ఫౌంటెయిన్ సందర్శకులను కనువిందు చేయనుంది. ప్రస్తుతం పీపుల్స్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన మ్యూజికల్ ఫౌంటెయిన్ హుస్సేన్‌సాగర్ వెంట గల పర్యాటక ప్రాంతాన్ని సందర్శించేందుకు వచ్చేవారికి ఎంతగానో ఆకట్టుకుంటుంది. అదే తరహాలో సంజీవయ్య పార్కు వద్ద హుస్సేన్‌సాగర్‌లో మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు చేయడానికి కేంద్ర టూరిజం శాఖ కసరత్తు చేస్తోంది. సరికొత్తగా ఏర్పాటు చేయనున్న మ్యూజికల్ ఫౌంటెయిన్‌తో సంజీవయ్య పార్కు, కొత్తగా ఏర్పాటు చేసిన లేక్ వ్యూ పార్కు, బతుకమ్మఘాట్ వైపు గల ట్యాంక్‌బండ్ సందర్శకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చొరవతో పార్కు వెంట మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు. పార్కులో స్ట్రీట్‌లైట్స్, వాక్‌వే, విద్యుత్ పనులను రూ. 20 లక్షలతో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు.


లోన్ మేళాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ప్రసంగిస్తున్న నిమ్స్‌మే సభ్యులు

నిమ్స్‌మేలో లోన్‌మేళాకు విశేష స్పందన

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్‌మే) క్యాంపస్‌లో బుధవారం నిర్వహించిన లోన్‌మేళాకు విశేష స్పందన వచ్చింది. ఈ మేళాలో ప్రైవేట్, ప్రభుత్వరంగ బ్యాంకులు యూనియన్ బ్యాంక్, ఇండియన్‌బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, కెనరాబ్యాంక్ తదితర బ్యాంకులు పాల్గొన్నాయి. నిమ్స్‌మే ఫ్యాకల్టీ సభ్యులు చౌదరి రుణమేళాను ప్రారంభించారు. ఫ్యాకల్టీ సభ్యులు జెకోటేశ్వరరావు, వి.స్వప్న లోన్‌మేళాను సమన్వయం చేశారు. ఈ మేళాకు మొత్తం 163 మందికిపైగా ఔత్సాహిక చిన్న తరహా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. బ్యాంకులు తమ స్టాల్స్ ఏర్పాటు చేసి ఇంటర్వ్యూలు నిర్వహించారు.


మధుయాష్కీ సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరిన రాజిరెడ్డి తదితరులు

ఐఎన్టీయూసీలో చేరిన ఈయూ నేతలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కె.రాజిరెడ్డితో పాటు కార్యవర్గసభ్యులు కాంగ్రెస్ పార్టీ క్యాంపెనింగ్ చైర్మన్ మధుయాష్కీ.గౌడ్ సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. గాంధీభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు సి.సతీష్‌కుమార్‌తో, వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రాజిరెడ్డి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడ్డారు. ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించటానికి ఈ జేఏసీ కృషి చేస్తోందని తెలిపారు. ఈ జేఎస్‌సీ ఎప్పటికీ ఉద్యోగ కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు.

ట్రక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

బోయినపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ట్రక్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి తీవ్రగాయాల పాలైన ఘటన బోయినపల్లిలోని నందమూరినగర్ వద్ద ఉన్న కార్ల షోరూం సమీపంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందమూరినగర్ వద్ద ఉన్న కార్ల షోరూంకు టాటా కార్లతో వచ్చిన ట్రక్ అన్‌లోడ్ చేస్తున్న సమయంలో అదుపు తప్పి వెనుకభాగంలో ఉన్న ఓ చెట్టుతో పాటు, అటు నుంచి వెళ్తున్న మహేష్ అనే వ్యక్తిని ఢీకొంది. దీంతో మహేష్ తీవ్ర గాయాలపాలై స్పృహ తప్పి పడిపోయాడు. స్థానికులు బోయినపల్లి పోలీసులకు, 108కు సమాచారం అందించారు. మహేష్‌ను ఆస్పత్రికి తరలించారు. ట్రక్ డ్రైవర్ పరారీలో ఉన్నారు. షోరూమ్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బస్తీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బోయినపల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార గృహంపై దాడి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ గృహంపై మధురానగర్ పోలీసులు దాడి చేసి యువతిని, విటుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధురానగర్‌కాలనీలోని మహ్మద్ క్యాజిల్ అపార్ట్‌మెంట్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు దాడిచేసి తనిఖీ చేయగా తోరణి, గుడిపూడి దుర్గాప్రసాద్ అనే యువతీ, యువకుడు పోలీసులకు చిక్కారు. వారిని విచారించగా అనంతపురం ప్రాంతానికి చెందిన రెండెద్దుల విజయ్‌కుమార్‌రెడ్డి, అండమల స్వీటీ అలియాస్ ఝాన్సీ వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

అమీర్‌పేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ స్వామి కాంప్లెక్స్ సమీపంలోని కల్లు కాంపౌండ్ ఎదురుగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ సంఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా వేల్పులపాడు గ్రామానికి చెందిన జయరాజు(31) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బీకే గూడలో తన భార్యతో కలిసి ఉంటున్నాడు. కూలిపని చేసుకునే జయరాజ్ వచ్చిన డబ్బుతో మద్యం, కల్లు తాగుతుండేవాడు. మంగళవారం రాత్రికూడా కల్లుకాంపౌండ్‌లో కల్లు తాగి పడిపోయాడు. బుధవారం ఉదయం ఎంతసేపటికీ లేవకపోవడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చే సరికి అతను మృతి చెంది ఉన్నట్టు పోలీసులు నిర్ధారించారు. జయరాజు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కాగా అతని భార్య ఇటీవలే సొంత గ్రామానికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఓవర్‌టేక్ చేయబోయి..

అమీర్‌పేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ యువకుడు కారును ఓవర్‌టేక్ చేయబోయి మెట్రో పిల్లర్‌ను ఢీకొని తీవ్రగాయాలతో మృతి చెందాడు. ఈ సంఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా లక్ష్మణచంద మండలానికి చెందిన సిరిపురం నిఖిల్(21) బాపునగర్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ సెల్‌ఫోన్ రిపేరింగ్ నేర్చుకుంటున్నాడు. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో ఈఎస్‌ఐ నుంచి ఎస్‌ఆర్‌నగర్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. బాపునగర్ వద్ద తన ముందున్న కారును ఓవర్‌టేక్ చేయబోయి వాహనం అదుపుతప్పి మెట్రోపిల్లర్‌ను ఢీకొట్టి కింద పడిపోయాడు. తీవ్రగాయాలైన యువకుడిని 108లో అమీర్‌పేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తండ్రి ఆనంద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీఐ ఆదిరెడ్డికి అభినందనలు


సీఐ ఆదిరెడ్డిని సత్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి

బోరబండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బోరబండ సీఐగా బాధ్యతలు చేపట్టి కే.ఆదిరెడ్డిని సంఘ సేవకులు కళ్లెం శ్రీనివాసరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో సుబ్రహ్మణ్యం రాజు, రవీందర్‌రెడ్డి, అబ్దుల్ ఖాదర్, వీరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

టీఈఏఎస్‌ఏ డైరీ ఆవిష్కరించిన ప్రొఫెసర్ కోదండరాం


డైరీని ఆవిష్కరిస్తున్న ప్రొ.కోదండరాం, అసోసియేషన్ నేతలు

పంజాగుట్ట, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల మీద ఉందని తెలంగాణ జనసమితి (టీజేఎస్) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బుధవారం జీటీఎస్‌కాలనీలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అకౌంట్స్ స్టాఫ్ అసోసియేషన్ (టీఈఏఎస్‌ఏ) నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజా సంక్షేమానికి పట్టుకొమ్మలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల మీద ఉందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఉద్యోగులు తమవంతు పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, హరీష్, చంద్రశేఖర్, ఈశ్వరయ్య గౌడ్, కేవీ ప్రభాకర్‌రావు, వేద ప్రకాష్, రాజు, సాంబశివ, ఇమాన్యువల్, బాలరాజు పాల్గొన్నారు.

సూరారం మల్లారెడ్డి ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు


మాట్లాడుతున్న మల్లారెడ్డి ఆస్పత్రి చైర్మన్ భద్రారెడ్డి, ప్రీతిరెడ్డి

పంజాగుట్ట, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): పద్నాలుగేళ్లుగా ప్రజలకు ఉచిత వైద్యసేవలందిస్తున్న సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రిలో ఇక నుంచి అన్ని విభాగాలలో వైద్య సేవలను ఉచితంగా అందిస్తామని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ సీహెచ్.భద్రారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతిరెడ్డి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. పద్నాలుగేళ్లుగా ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందించామని, అయితే ఈ సేవలను మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, నర్సాపూర్, మెదక్ పరిసర ప్రాంత ప్రజలు ఎక్కువగా వినియోగించుకున్నారని తెలిపారు. ఇకనుంచి రాష్ట్ర ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, స్కిన్, హార్ట్, న్యూరాలజీ, సర్జరీ, యూరాలజీ, అప్తాల్మాలజీ, ఈఎన్‌టీ, మెడికల్ అంకాలజీ, తదితర అన్ని విభాగాల్లో ఉచిత సేవలు అందిస్తామన్నారు. ఇప్పటికే ప్రసూతి సేవలు ఉచితంగా అందజేయడంతో పాటు పుట్టిన ప్రతీ ఆడబిడ్డకు ఐదు వేల రూపాయలతో పాటు సీఎంఆర్ కిట్ ఇస్తున్నామన్నారు. వైద్య పరీక్షలు, చికిత్సలు ఉచితమని తెలిపారు. మల్లారెడ్డి హెల్త్ సిటీ డైరెక్టర్లు డాక్టర్ సుధారమ, డాక్టర్ సిద్ధప్ప గౌరవ్, డీన్ డాక్టర్ విశ్వేశ్వరశాస్త్రి, అకడమిక్ డీన్ డాక్టర్ రమణి, మల్లారెడ్డి మహిళా వైద్య కళాశాల డీన్ పాల్గొన్నారు.



నాలెడ్జ్ సిటీని సందర్శించిన నెదర్లాండ్స్ అంబాసిడర్ మారిసా గెరాడ్స్ తదితరులు

ఇండియాకు ఐటీ హబ్‌గా హైదరాబాద్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఐటీ రంగంలో హైదరాబాద్ ఇండియాలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందిందని ఇక్కడ పెట్టుబడులకు, ఉపాధికి మంచి అవకాశాలున్నాయని నెదర్లాండ్స్ ఇండియా భూటాన్, నేపాల్ అంబాసిడర్ మారిసా గెరాడ్స్ అన్నారు. బుధవారం ఆమె నాలెడ్జ్ సిటీలోని డచ్‌కు చెందిన జిబియా సిఎంబిటీ, ప్లానెస్ సాఫ్ట్‌వేర్ సంస్థలను సందర్శించారు. జిబియా సీవోవో కిరణ్ మధునాపంతులతో కలిసి డచ్ కంపెనీలలో పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చానని ఇక్కడ వ్యాపార పెట్టుబడులు విస్తరించేందుకు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి మాట్లాడబోతున్నట్లు తెలిపారు.

పాఠశాల స్నాతకోత్సవంలో విషాదం..

- ఎల్బీ స్టేడియం సంపులో పడి యూకేజీ బాలుడి మృతి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఎల్బీస్టేడియంలో పాఠశాల స్నాతకోత్సవానికి వచ్చిన బాలుడు సంపులో పడి మృతి చెందాడు. స్నాతకోత్సవంలో భాగంగా యూకేజీ సర్టిఫికెట్ అందుకున్న బాలుడిని చూసి మురిసిపోయిన తల్లి తండ్రులకు మనోవేదనే మిగిలింది. స్నాతకోత్సవంలో పాల్గొనడానికి ఎల్‌కేజీ విద్యార్థి మహమ్మద్ ఆహిల్(5) తన తల్లి షఫియా సుల్తానా, సోదరుడితో కలిసి వచ్చాడు. మంగళవారం రాత్రి బహుమతి కార్యక్రమం ప్రారంభం అవుతుండగా.. స్టేడియం గేట్ నెంబరు 10, 11 మధ్య బాలుడు తచ్చాడుతూ పక్కనే ఉన్న గోతిలో కాలు పెట్టగా జారి సంపులో పడిపోయాడు. ఆహిల్ కనిపించడంలేదని తల్లి, ఇతరులు వెతుకుతున్నారు. సంపులో చూడగా జారిపడిన ఆనవాళ్లు కనపడడంతో అందులోకి దిగి బాబును బయటకు తీశారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆహిల్‌ను బషీర్‌బాగ్‌లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు.



కార్యక్రమంలో అల్లు స్నేహారెడ్డి, ఆస్పత్రి సీఎండీ డాక్టర్ రమేష్ కంచర్ల తదితరులు

'రెయిన్‌బో'లో బటర్‌ఫ్లై ఎసెన్షియల్ ప్రారంభం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పిల్లలు, మహిళలకు హానికరం కాకుండా ఉండే వస్తువులకు సంబంధించిన బటర్‌ఫ్లై ఎసెన్షియల్‌ను రెయిన్‌బో చిల్డ్రన్ ఆస్పత్రిలో అల్లు స్నేహారెడ్డి బుధవారం ప్రారంభించారు. పిల్లలు, మహిళలకు సంబంధించి పూర్తి ఆర్గానిక్ పదార్థాలతో తయారైన ఉత్పత్తులనే ఇక్కడ అందుబాటులో ఉంటాయని రెయిన్‌బో చిల్డ్రన్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ రమేష్ కంచర్ల వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదర్శ కాంచర్ల, డాక్టర్ ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మెగా హెల్త్ క్యాంప్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్‌స్టేషన్ (లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్) విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డ్ ఆఫీసర్లకు నిర్వహించిన మెగా హెల్త్ చెకప్ శిబిరం బుధవారం ముగిసింది. క్యాంపు నిర్వాహకులు, మెడికవర్ ఆస్పత్రి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ డా. దుర్గేష్ శివ, మెడికవర్ ఆస్పత్రి సిబ్బంది, సీటీసీ డాక్టర్లు సరిత, సుకుమార్ తదితరులను సీపీ అవినాష్ మహంతి అభినందించారు. కార్యక్రమంలో సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ నర్సింహా కొత్తపల్లి, పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు వైద్య బృందం పాల్గొన్నారు.

మెడికల్ బిల్లులు అందక జేఎన్‌టీయూ ఉద్యోగుల గగ్గోలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): వైద్యానికి సంబంధించిన బిల్లులు సమర్పించి నెలలు గడుస్తున్నా మంజూరు చేయకపోవడంపై జేఎన్‌టీయూలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు, పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జేఎన్‌టీయూ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తక్షణమే బిల్లులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రార్‌ను కలిసిన వారిలో మాజీ ఫైనాన్స్ ఆఫీసర్ చంద్రశేఖర్, మాజీ డిప్యూటి రిజిస్ట్రార్ ప్రసాద్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన కార్మిక విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు

బాలానగర్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఏ. శారదారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజీనామా పత్రాన్ని మాజీ మంత్రి కేటీఆర్‌కు పంపినట్లు ఆమె చెప్పారు. కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు, కార్మిక నాయకులకు పార్టీపరంగా అవమానాలు జరుగుతున్నాయని, అవమానాలను ఎదుర్కుంటూనే మౌనం వహించానని తన ఆవేదనను వ్యక్తం చేశారు.

విద్య కోసం బడ్జెట్ కేటాయింపులను పెంచాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఆల్‌ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏఐడీఎస్‌ఓ) హైదరాబాద్ జిల్లా 10వ విద్యార్థి మహాసభ బుధవారం జరిగింది. లక్డీకాపూల్‌లోని స్మామాట్ కాంప్లెక్స్‌లోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన ఈ మహాసభలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రముఖ రచయిత డాక్టర్ రాపోలు పాల్గొని మాట్లాడారు. నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఏఐడీఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు జె.మల్లేష్‌రాజ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యాభివృద్ధికి సరిపడా నిధులు మంజూరు చేయలేదని అన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ట్రైబల్ వేల్ఫేర్ అధికారి చందన సర్వే

జాతీయ క్రీడలకు బోయిన్‌పల్లి విద్యార్థులు

బోయినపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మధ్యప్రదేశ్ భోపాల్‌లో నిర్వహించనున్న ట్రైబల్ వెల్ఫేర్ జాతీయస్థాయి క్రీడా పోటీలకు తెలంగాణ నుంచి బోయినపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ వాటర్ స్పోర్ట్స్ ప్రభుత్వ అకాడమీ విద్యార్థులు 23 మంది ఎంపికయ్యారు. తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు చందన సర్వే ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, లాలూనాయక్, హెచ్‌డబ్ల్యూఓ నీలిమ, కోచ్ భూపాల్ పాల్గొన్నారు.

కేసు వాపసుకు బెదిరించిన భర్తపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): గతంలో పెట్టిన కేసు వాపసు తీసుకోవాలని లేదంటే చంపేస్తానంటూ కట్టుకున్న భార్యను, కుమారుడిని బెదిరిస్తున్న ఓ వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. లక్ష్మీనర్సింహనగర్‌కు చెందిన విజయమ్మ, రామచంద్రయ్య భార్యాభర్తలు. పది నెలల క్రితం రామచంద్రయ్య భార్యను కర్రతో కొట్టాడు. గాయపడ్డ ఆమె కుమారుడు శివశంకర్‌తో కలిసి ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. జైలు నుంచి వచ్చాక రామచంద్రయ్య భార్య పిల్లలతో ఉంటున్నాడు. ఇటీవల తనపై పెట్టిన కేసును విత్‌డ్రా చేసుకోవాలని భార్యపై ఒత్తిడితేవడం మొదలుపెట్టాడు. భార్య ఊరేళ్లిన సమయం చూసుకొని కుమారుడిని చంపేస్తానంటూ బెదిరించాడు. విజయమ్మ ఫిర్యాదుమేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

విద్యారంగ సమస్యలపై చర్యలు చేపట్టాలి

- ఏబీవీపీ నాయకుల డిమాండ్

రెజిమెంటల్‌బజార్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఉద్యమం తప్పదని అఖిల భారత విద్యాపరిషత్(ఏబీవీపీ) నాయకులు హెచ్చరించారు. వెంటనే పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్ బిల్లులను విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని బుధవారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద రోడ్డు మీద బైఠాయించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.5300 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని, యూనివర్సిటీ పరిధిలో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్‌గా మార్చాలని, డిగ్రీ, పీజీ సెమిస్టర్ పరీక్ష ఫీజులను తగ్గించాలని, డిగ్రీ కాలేజీలలో అడ్మిషన్ పేరుతో వసూలు చేస్తున్న ఫీజులను రద్దు చేయాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని, హాస్టల్ వసతి గృహాల్లో, హెల్త్ సెంటర్‌లలో వసతులు కల్పించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలని డిమాండ్‌లతో ధర్నా చేశారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని విరమించాలని మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ఆందోళన కారులకు తెలిపినప్పటికీ అలాగే కొనసాగిస్తుండటంతో ఎస్‌ఐలు కిషన్‌యాదవ్, శ్రీవర్ధన్, పోలీస్ సిబ్బంది ఏబీవీపీ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకుని వాహనాలలో తరలించడంతో ధర్నా ముగిసింది. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలు, మహేష్, బేగంపేట టౌన్ సెక్రటరీ సాకేత్, సికింద్రాబాద్ పీజీ కాలేజీ ప్రెసిడెంట్ చంద్రకాంత్, సెక్రటరీ చందు, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ గగన్, గర్ల్స్ కన్వీనర్ జ్యోష్న, శివాని, సందీప్, మహాలక్ష్మి, ఉమామహేశ్వరి, వర్ష, నాగరాజు, మహేష్, ముఖేష్, వంశీ, దినేష్, అక్షయ్, మనోజ్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

టీఈఏఎస్ఏ డైరీ ఆవిష్కరణ సభలో ప్రొఫెసర్ కోదండరాం

పంజాగుట్ట, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల మీద ఉందని తెలంగాణ జనసమితి (టీజేఎస్) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బుధవారం జీటీఎస్‌కాలనీలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అకౌంట్స్ స్టాఫ్ అసోసియేషన్ (టీఈఏఎస్ఏ) నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజా సంక్షేమానికి పట్టుకొమ్మలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల మీద ఉందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఉద్యోగులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, హరీష్, చంద్రశేఖర్, ఈశ్వరయ్య గౌడ్, కేవీ ప్రభాకర్‌రావు, వేద ప్రకాష్, రాజు, సాంబశివ, ఇమాన్యువల్, బాలరాజు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న ప్రొ.కోదండరాం, అసోసియేషన్ నేతలు



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేవైఎం కార్యకర్తలు

రాష్ట్రపతిని కలిసిన బీజేవైఎం నాయకులు

చిలకలగూడ : సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేవైఎం కార్యకర్తలు మెట్టుగూడ డివిజన్ అధ్యక్షుడు శ్రీనాథ్ ముదిరాజ్ నాయకత్వంలో న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రపతిని కలవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

ట్రక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

బోయినపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ట్రక్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి తీవ్రగాయాల పాలైన ఘటన బోయినపల్లిలోని నందమూరి నగర్ వద్ద ఉన్న కార్ల షోరూమ్ సమీపంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందమూరినగర్ వద్ద ఉన్న కార్ల షోరూమ్‌కు టాటా కార్లతో వచ్చిన ట్రక్ అన్‌లోడ్ చేస్తున్న సమయంలో అదుపు తప్పి వెనుక భాగంలో ఉన్న ఓ చెట్టుతో పాటు, అటు నుంచి వెళ్తున్న మహేష్ అనే వ్యక్తిని ఢీకొంది. దీంతో మహేష్ తీవ్ర గాయాలపాలై స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే స్థానికులు గమనించి బోయినపల్లి పోలీసులకు, 108కు సమాచారం అందించారు. మహేష్‌ను ఆస్పత్రికి తరలించారు. ట్రక్ డ్రైవర్ పరారీలో ఉన్నారు. కాగా టాటా షో రూమ్ యాజమాన్యం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని నందమూరినగర్ బస్తీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. షో రూమ్ నిర్వాహకులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనపై ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

బేగంపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): బేగంపేట డివిజన్ బ్రాహ్మణవాడిలోని సివరేజీ, సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. బుధవారం జీహెచ్ఎంసీ అధికారులు, కార్పొరేటర్ టి.మహేశ్వరితో కలిసి ఆయన బ్రాహ్మణవాడి, వడ్డెరబస్తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా లేన్ నెంబరు 3, 4లలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను, సివరేజీ పనులను పరిశీలించారు. పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నాలా అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు టి.శ్రీహరి, నరేందర్‌రావు, శేఖర్, పాటిగడ్డ గిరి, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవయ్య పార్కు సమీపంలో మ్యూజికల్ ఫౌంటెయిన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): హుస్సేన్‌సాగర్‌లో మరో మ్యూజికల్ ఫౌంటెయిన్ సందర్శకులను కనువిందు చేయనుంది. ప్రస్తుతం పీపుల్స్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన మ్యూజికల్ ఫౌంటెయిన్ హుస్సేన్‌సాగర్ వెంట గల పర్యాటక ప్రాంతాన్ని సందర్శించేందుకు వచ్చేవారిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. అదే తరహాలో సంజీవయ్య పార్కు వద్ద హుస్సేన్‌సాగర్‌లో మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు చేయడానికి కేంద్ర టూరిజం శాఖ కసరత్తు చేస్తోంది. సరికొత్తగా ఏర్పాటు చేయనున్న మ్యూజికల్ ఫౌంటెయిన్‌తో సంజీవయ్య పార్కు, కొత్తగా ఏర్పాటు చేసిన లేక్ వ్యూ పార్కు, బతుకమ్మఘాట్ వైపు గల ట్యాంక్‌బండ్ సందర్శకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సంజీవయ్య పార్కు వెంట మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు పనులు భారీ జాతీయ జెండా వద్ద హుస్సేన్‌సాగర్‌లో ప్రారంభమవ్వగా, పార్కులో స్ట్రీట్ లైట్స్, వాక్‌వేతో పాటు విద్యుత్ పనులను హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు.



లోన్ మేళాలో పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్న నిమ్స్‌మే సభ్యులు

నిమ్స్‌మేలో లోన్‌మేళాకు విశేష స్పందన

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్‌మే) క్యాంపస్‌లో బుధవారం నిర్వహించిన లోన్‌మేళాకు విశేష స్పందన వచ్చింది. ఈ మేళాలో ప్రైవేట్, ప్రభుత్వరంగ బ్యాంకులు యూనియన్ బ్యాంక్, ఇండియన్‌బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, కెనరాబ్యాంక్ తదితర బ్యాంకులు పాల్గొన్నాయి. నిమ్స్‌మే ఫ్యాకల్టీ సభ్యులు చౌదరి రుణమేళాను ప్రారంభించారు. ఫ్యాకల్టీ సభ్యులు జె.కోటేశ్వరరావు, వి.స్వప్న లోన్‌మేళాను సమన్వయం చేశారు. ఈ మేళాకు మొత్తం 163 మందికి పైగా ఔత్సాహిక చిన్న తరహా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. బ్యాంకులు తమ స్టాల్స్ ఏర్పాటు చేసి ఇంటర్వ్యూలు నిర్వహించారు.

అమీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



నియామకపత్రంతో శ్రీనివాసరావు

అమీర్‌పేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎస్.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం డీసీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్‌యాదవ్ నియామక ఉత్తర్వులు బుధవారం జారీ చేశారు. ఈ నియామకపు పత్రాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

సనత్‌నగర్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడిగా మునీర్‌ఖాన్



నియామకపత్రంతో మునీర్‌ఖాన్

బేగంపేట:సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడిగా బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ కాంగ్రెస్ నేత మునీర్‌ఖాన్‌ను నియమించింది. బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ నియామక పత్రాన్ని మునీర్‌ఖాన్ అందజేశారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

అమీర్‌పేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ స్వామి కాంప్లెక్స్ సమీపంలోని కల్లు కాంపౌండ్ ఎదురుగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా వేల్పులపాడు గ్రామానికి చెందిన జయరాజు(31) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బీకే గూడలో తన భార్యతో కలిసి ఉంటున్నాడు. కూలి పని చేసుకునే జయరాజ్ వచ్చిన డబ్బుతో మద్యం, కల్లు తాగుతుండేవాడు. మంగళవారం రాత్రి కూడా కల్లుకాంపౌండ్‌లో కల్లు తాగి పడిపోయాడు. బుధవారం ఉదయం ఎంతసేపటికీ లేవకపోవడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చే సరికి అతను మృతి చెంది ఉన్నట్టు పోలీసులు నిర్ధారించారు. జయరాజు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కాగా అతని భార్య ఇటీవలే సొంత గ్రామానికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఓవర్‌టేక్ చేయబోయి..

అమీర్‌పేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ యువకుడు కారును ఓవర్‌టేక్ చేయబోయి మెట్రో పిల్లర్‌ను ఢీకొని తీవ్రగాయాలతో మృతి చెందాడు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా లక్ష్మణచంద మండలానికి చెందిన సిరిపురం నిఖిల్(21) బాపునగర్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ సెల్‌ఫోన్ రిపేరింగ్ నేర్చుకుంటున్నాడు. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో ఈఎస్ఐ నుంచి ఎస్ఆర్‌నగర్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. బాపునగర్ వద్ద తన ముందున్న కారును ఓవర్‌టేక్ చేయబోయి వాహనం అదుపుతప్పి మెట్రోపిల్లర్‌ను ఢీకొట్టి కింద పడిపోయాడు. తీవ్రగాయాలైన యువకుడిని 108లో అమీర్‌పేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తండ్రి ఆనంద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



విద్యుత్‌శాఖాధికారులతో సమావేశంలో కార్పొరేటర్ సామల హేమ

కరెంట్‌కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ సామల హేమ

బౌద్ధనగర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో కరెంట్ కోతలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ విద్యుత్‌శాఖాధికారులను కోరారు. బుధవారం సీతాఫల్‌మండి విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులతో కార్పొరేటర్ సమావేశమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండువందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరెంట్ కోతలు లేకుండా ట్రాన్స్‌ఫారంలకు మరమ్మతులు చేయాలని సూచించారు. సమావేశంలో ఏడీఈ మహేశ్, ఏఈ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాలాజీ, లక్ష్మి పాల్గొన్నారు. అనంతరం జలమండలి మేనేజర్ అన్విత్‌తో సమావేశమై పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, వేసవికాలంలో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడిగా శ్రీహరి



బౌద్ధనగర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడిగా జామై ఉస్మానియాకు చెందిన కోలనుపాక శ్రీహరి నియమితులయ్యారు. పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని శ్రీహరికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వెంకట్ సురేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.



రమాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రమాబాయి అంబేడ్కర్‌కు ఘన నివాళి

బౌద్ధనగర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ సతీమణి రమాబాయి అంబేడ్కర్ 127 జయంతిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పార్శీగుట్ట కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు కొప్పుల సాయి కుమార్‌మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహాజన సోషలిస్ట్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టీవీ నర్సింహారావుమాదిగ, జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్, సికింద్రాబాద్ ఇన్‌చార్జి తుమ్మల శివప్రసాద్‌మాదిగ పాల్గొని అంబేడ్కర్ సతీమణి రమాబాయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

జిమ్‌లో పరికరాల పరిశీలన



జిమ్‌లో పరికరాలను పరిశీలిస్తున్న జంపన ప్రతాప్

బోయినపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లోని జిమ్ ను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ జంపన ప్రతాప్ బుధవారం పరిశీలించి, వ్యాయామ వస్తువులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ ప్లే గ్రౌండ్‌ను పూర్తిగా ఆధునీకరించనున్నట్లు తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్, సాయిబాబాయాదవ్, కరణ్‌సింగ్, జంపన రవి పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీకి పతనం తప్పదు

చిలకలగూడ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పరాజయం తప్పదని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమికి సీపీఐ కార్యకర్తలంతా క్రియాశీలకంగా పనిచేయాలని ఆ పార్టీ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం దూద్‌బావి కమ్యూనిటీ హాల్‌లో సీపీఐ మెట్టుగూడ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు, వంట గ్యాస్ ధరలు పెరిగిపోయాయని, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ పరాజయం తప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, సోమయ్య, యాదగిరి, ఆంజనేయగౌడ్, హనుమంతు పాల్గొన్నారు.



గాంధీలో నియమితులైన కార్యవర్గ సభ్యులు

గాంధీలో పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయీస్ కార్యవర్గం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రి పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయీస్ నూతన కార్యవర్గం బుధవారం నియామకమైంది. గాంధీ ఆస్పత్రిలో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్‌మెడికల్ ఎంప్లాయీస్, ఐఎన్‌టీయూసీ (ప్రభుత్వ అనుబంధ సంస్థ)లు కలిసి ప్రత్యేక సమావేశంలో ఈ కార్యవర్గం నియామకమైంది. నూతన కార్యవర్గంలో గాంధీ యూనిట్ అధ్యక్షుడిగా ఎం. శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా రాములు, వర్కింగ్ అధ్యక్షుడిగా వెంకటరత్నం, కోశాధికారిగా అంజయ్య అనురాధ, మాలతి, ఉపాధ్యక్షులుగా జ్ఞానేశ్వర్, షబ్బీర్ ఆలీ, లింగయ్య, జ్యోతి, వజ్రమ్మ, దుర్గ, సహాయ కార్యదర్శులు యాదగిరి, నర్సింహగౌడ్, ఎల్లమ్మ, దీన, పద్మ, కృష్ణవేణి, కార్యవర్గ సభ్యులు నర్సింహ, సుబ్బలక్ష్మి, వెంకటస్వామి, వినోద్, సునీత, వెంకన్న, ప్రచార కార్యదర్శులు వాణి, మహేందర్, హబీబ్, వెంకటమ్మ, ఐలియా, శ్రీనివాస్ నియమితులయ్యారు.

గోపాలపురం సీఐగా నర్సింగ్‌రావు బాధ్యతల స్వీకరణ



అడ్డగుట్ట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నార్త్‌జోన్ గోపాలపురం పోలీస్‌స్టేషన్ సీఐగా నర్సింగ్‌రావు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీఐగా పనిచేసిన మురళీధర్ ఇటీవల ఓ నిర్మాత హత్య కేసులో సరైన విచారణ చేపట్టకపోవడంతో నగర సీపీ శ్రీనివాస్‌రావు ఇతడిని సస్పెండ్ చేయగా హెడ్ క్వార్టర్‌కు అటాచ్ అయ్యారు. ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించిన నర్సింగ్‌రావు గతంలో కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐగా పనిచేసి ఇక్కడికి వచ్చారు. నగరంలోని పలు పోలీస్ స్టేషన్‌లలో సీఐగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ పూర్వకంగా ఉంటానని నేరాలకు పాల్పడితే ఎలాంటి వారినైనా చట్టపరంగా శిక్షిస్తానన్నారు.